క్లుప్తంగా

ఫ్యామిలీ డాక్టర్ ప్రారంభం

పుంగనూరు: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. పట్టణంలోని భగత్ సింగ్ కాలనీలో జరిగిన ఈకార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఇంటి వద్దనే వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని, దీన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. మెడికల్ ఆఫీసర్ సల్మా, సూపర్‌వైజర్ హరినాథరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

గరుడ వాహనంపై దాశరథి



పలమనేరు: పట్టణంలోని పాతపేట పెద్దగాండ్ల వీధిలో వెలసిన శ్రీరామ భజన మందిరం శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి గరుడ వాహనంపై సీతారాములు విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. ఆలయం వద్ద అన్నదానం చేశారు.

గంగవరం ఎస్ఐగా ప్రతాప్‌రెడ్డి

గంగవరం: గంగవరం ఎస్ఐగా ప్రతాప్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. నర్సింగరాయపేట నుంచి ఆయన ఇక్కడికి రాగా, ఇక్కడ పనిచేస్తున్న సుధాకర్‌రెడ్డి తవణంపల్లెకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలుగకుండా చర్యలు తీసుకుంటానని తెలిపారు. బాధ్యతలు చేపట్టిన ఎస్ఐను వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి, సత్కరించారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



సరుకులను పంపిణీ చేస్తున్న టీచర్ ఖాదర్

సోమల: మండలంలోని నంజంపేటలో ముస్లిం మైనారిటీ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. కుల,మతాలకతీతంగా 30 కుటుంబాలకు రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని 13 రకాల సరుకులను అందించారు. మాజీ సర్పంచ్ ఖయ్యూం బాషా, లైన్‌మ్యాన్ ఇర్ఫాన్, టీచర్ ఖాదర్‌వల్లీ, కండెక్టర్ చాంద్‌బాషా, అస్లాం, అమ్ము,రిజ్వాన్, అక్బర్ బాషా పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలు

చౌడేపల్లె: చౌడేపల్లె– పలమనేరు మార్గంలోని శెట్టిపేట సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఎస్ఐ రవికుమార్ కథనం మేరకు.. చారాల కురప్పల్లెకు చెందిన చిన్నరెడ్డెప్ప(35) బైక్‌లో చౌడేపల్లెకు వచ్చి స్వగ్రామానికి తిరిగి వెళ్తున్నాడు. శెట్టిపేట సమీంలో బైక్‌ను రాయలపేట నుంచి మదనపల్లె వైపు వస్తున్న ఆటో ఢీకొంది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన చిన్నరెడ్డెప్పను 108లో ప్రభుత్వాస్పత్రికి తరలించగా వైద్యులు తిరుపతికి రెఫర్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

పలమనేరు సమీపంలో..

పలమనేరు: పట్టణ సమీపంలోని నాగమంగళం వద్ద శుక్రవారం బైక్‌ను టెంపో ఢీకొన్న ప్రమాదంలో పట్టణానికి చెందిన ఇబ్రహీం (54) అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పట్టణంలోకి ఆయన బైక్‌పై వస్తుండగా ముందు వెళుతున్న టెంపో ఉన్నట్లుండి పక్కకు తిప్పడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. క్షతగాత్రుడిని 108 సిబ్బంది స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి



సురేష్ (ఫైల్)

పుంగనూరు: పట్టణంలోని కట్టకిందపాళ్యెంకు చెందిన నారాయణప్ప కుమారుడు సురేష్(20) అనుమానస్పద స్థితిలో శుక్రవారం మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. సురేష్ మంగళవారం సాయంత్రం స్నేహితులతో కలసి బయటకు వెళుతున్నట్లు సోదరుడు గంగాధర్‌కు తెలిపాడు. అందడంతో మండలంలోని ఏ.కొత్తకోట వద్ద తీవ్ర రక్త గాయాలతో పడి ఉన్నట్లు సమాచారం అందించడంతో గంగాధర్ అక్కడికి వెళ్లాడు. వెంటనే సురేష్‌ను స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో తిరుపతిలో స్విమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అతను శుక్రవారం మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టమ్‌కు తరలించారు.

14న అంబేడ్కర్ జయంతి

సదుం: మండల కేంద్రంలో ఈనెల 14న అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి తెలిపారు. స్థానిక అంబేడ్కర్ భవనంలో శుక్రవారం జయంతి నిర్వహణపై సమావేశం నిర్వహించారు. అధిక సంఖ్యలో దళితులు హాజరయ్యేలా చూడాలని ఆ యన కోరారు. నాయకులు సీతాపతి, రామచంద్రయ్య, రమేష్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మళ్లీ సీఎం కావాలి

- ఎక్కడికి వెళ్లినా జనం ఇదే కోరుకుంటున్నారు
- విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి
- జగనన్నే మా భవిష్యత్తు ప్రారంభించిన మంత్రి



పుంగనూరు: భగత్‌సింగ్‌కాలనీ కార్యక్రమంలో మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, శివశంకర్‌రెడ్డి

పుంగనూరు: ఏ ఇంటికి వెళ్లినా సంక్షేమ పథకాల ప్రదాత జగనన్నే మళ్లీ సీఎం కావాలంటున్నారని రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, గనులశాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. సంక్షేమ పథకాలను ప్రజలకు వద్దకు తీసుకెళ్లేందుకు 'జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమానికి శుక్రవారం పుంగనూరు భగత్‌సింగ్‌కాలనీలో మంత్రి శ్రీకారం చుట్టారు. జగనన్నే మా భవిష్యత్తు రాయలసీమ జిల్లాల కోఆర్డినేటర్ శివశంకర్‌రెడ్డితో కలసి మంత్రి ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులతో చర్చించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేస్తున్న పనులను.. గత ప్రభుత్వంతో పోల్చి తమ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. నాలుగేళ్ల పాలనలో ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో లబ్ధిదారుల ఖాతాలకు అందజేసిన మొత్తాలను తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మంచి జరిగిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. క్యాలెండర్లు, డోర్ స్టికర్లు, ఫోన్ స్టికర్లు అంటించి, మిస్‌డ్‌కాల్ ఇప్పించారు. టీటీడీ ట్రస్టు బోర్డు మెంబర్ పోకల అశోక్‌కుమార్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు పెద్దిరెడ్డి, బైరెడ్డిపల్లె కృష్ణమూర్తి, జానపదకళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, నియోజకవర్గ పరిశీలకుడు జింకావెంకటాచలపతి, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, రాయలసీమ జిల్లాల మైనారిటీ సెల్ ఇన్‌చార్జ్ ఫక్రుద్దీన్ షరీఫ్, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ నాగరాజారెడ్డి, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

నూతన పాలనకు శ్రీకారం

కుప్పం: అర్హులైన వారందరికీ సంక్షేమ లబ్ధి అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శక పాలన అందిస్తున్నారని ఎంపీ రెడ్డెప్ప అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని సామగుట్టపల్లెలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలోనే సంక్షేమ పథకాలు అమలో రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. సంక్షేమ పాలన కావాలంటే ప్రజలు ఆశీస్సులు కావాలని కోరారు. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా చంద్రబాబు కుప్పానికి చేసింది ఏమి లేదన్నారు. డ్వాకా గ్రూపులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి చంద్రబాబు మోసం చేశారని ఆరోపించారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు దశల వారీగా రుణ మాఫీ చేస్తున్నారని పేర్కొన్నారు. కరోనా సమయంలో చంద్రబాబు నియోజకవర్గాన్ని గాలికి వదిలేసి హైదరాబాదికే పరిమిత మయ్యారని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కుప్పం వచ్చినప్పుడు గ్రామాల అభివృద్ధి కోసం రూ.వంద కోట్లు, మున్సిపాలిటి అభివృద్ధి కోసం రూ.66 కోట్లు నిధులు మంజూరు చేశారన్నారు. ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన పథకాలు యథాతథంగా కొనసాగాలంటే మళ్లీ జగనన్న సీఎంగా వచ్చేలా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. అనంతరం సామగుట్టపల్లెలో ఇంటింటికీ వెళ్లి అభిప్రాయాలు సేకరించి స్టికర్లు అంటించారు. నియోజకవర్గ పరిశీలకులు మొగశాల రెడ్డెప్ప, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, ఎంపీపీ అశ్వని, జెడ్పీటీసీ శరవణ, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

మాట తప్పని జగనన్న

పలమనేరు: ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే వెంకటేగౌడ పేర్కొన్నారు. పట్టణంలో జగనన్నే మాభవిష్యత్తు, జగనన్నే మా నమ్మకం కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. స్థానిక ఓంశక్తి ఆలయం వద్ద పూజలు నిర్వహించి ఇంటింటికీ వెళ్లి ప్రజల మనోభావాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం చంద్రబాబు ఎన్నికల హామీలను విస్మరించి జనాన్ని మోసం చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల హామీలను తుచ తప్పకుండా నెరవేర్చారని పేర్కొన్నారు. కోవిడ్ కష్టసమయంలోనూ పథకాలను కొనసాగించారని తెలిపారు. గత ప్రభుత్వ పాలనతో పోలిస్తే జగనన్న పాలనలో మీకు.. మీ ఫ్యామిలీకి మంచి జరిగిందా అని తెలుసుకున్నారు. కార్యక్రమ ఇంచార్జి శివశంకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర, వైస్ చైర్మెన్లు చాన్బాకమాల్, కిరణ్, ఏఎంసీ చైర్మెన్ హేమంత్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ, సచివాలయాల కన్వీనర్ కోదండరామయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పట్టణ నాయకులు పాల్గొన్నారు. పలమనేరు మండలంలో ఇదే కార్యక్రమం మండల కన్వీనర్ ఆధ్వర్యంలో బయ్యప్పగారిపల్లె పంచాయతీ కాలువపల్లి, రాష్ట్ర కార్యదర్శి రంగన్న ఆధ్వర్యంలో సముద్రపల్లి, పీఏసీఎస్ అధ్యక్షుడు రాజారెడ్డి ఆధ్వర్యంలో పెంగరగుంట, సర్పంచ్ చెంగమ్మ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కూర్మాయి సచివాలయాల పరిధుల్లో గృహసారథులు, కన్వీనర్ల ఆధ్వర్యంలో జరిగింది.



కుప్పం: ఇంటింటి సర్వేలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్



పలమనేరు: కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

ఓ త్యాగమయి.. నిను తలచె ప్రతిమది



పుంగనూరు సీఎస్ఐ చర్చి వద్ద జరిగిన గుడ్‌ఫ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న క్రైస్తవులు

పలమనేరు/పుంగనూరు/బైరెడ్డిపల్లె/రామకుప్పం: క్షమ, కరుణతో మానవాళికి శాంతి సందేశమిచ్చిన ఏసు ప్రభువును స్మరిస్తూ క్రైస్తవులు శుక్రవారం పలమనేరు, పుంగనూరు, కుప్పం నియోజకవర్గాల్లో గుడ్ ఫ్రైడేను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఏసు త్యాగాన్ని తెలియజేసే జీవన వృత్తాంతాలను కళ్లకు కట్టారు. చర్చిల్లో జరిగిన ప్రార్థనలకు, శిలువ ప్రదర్శనలకు క్రైస్తవులు తరలివచ్చారు. క్రీస్తు ప్రేమ, శాంతి సందేశాలు, త్యాగ నిరతని ఫాదర్లు, మత పెద్దలు వివరించారు. పలమనేరు పట్టణంలో సెయింట్ లూఈస్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జబారీ నుంచి ఏసు శిలువను మోసుకుంటూ పట్టణంలో ప్రదర్శన చేపట్టారు. పుంగనూరు సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. పాస్టర్ రాకేష్‌నిమోద్ క్రీస్తు సందేశాలను వివరించారు. బైరెడ్డిపల్లె సెయింట్ జోసెఫ్ చర్చి, సెయింట్ పాల్స్ చర్చి, ఎఫ్ఎంబీఎం చర్చిల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఫాస్టర్లు గుణశేఖర్, వరప్రసాద్, తిమోతీ తదితరులు పాల్గొన్నారు. రామకుప్పం ఆర్‌సీఎం చర్చిలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం శిలువ ప్రదర్శన నిర్వహించారు. ఫాదర్ జేమ్స్, సిస్టర్స్, దయానందం పాల్గొన్నారు.



పలమనేరు : శిలువ ప్రదర్శన



బైరెడ్డిపల్లెలో ర్యాలీ



రామకుప్పం: ఏసు భక్తి గీతాల ఆలాపన

నేడు విద్యుత్‌కు అంతరాయం

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని మంగళంపేట సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ పురుషోత్తం తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రజలు ఈ విషయం గుర్తించి సహకరించాలని కోరారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు





ప్రత్యేక అలంకారంలో శ్రీవిరూపాక్షి మారెమ్మ, విశేష అలంకారంలో లక్ష్మీనరసింహస్వామి

పుంగనూరు: పట్టణంలోని పలు ఆలయాలలో చైత్రమాసం బహుళ పాడ్యమిని పురస్కరించుకుని శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని ఏడూరు సమీపంలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో హోమాలు, పూజలు నిర్వహించారు. అలాగే శ్రీవిరూపాక్షి మారెమ్మను నవధాన్యాలతో ప్రత్యేకంగా అలంకరించి రాహుకాల పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు నెయ్యిదీపాలు వెలిగించి, చలిపిండి, పెరుగన్నం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

డీఏ బకాయిలు చెల్లించాలి



మాట్లాడుతున్న మనోహర్ రెడ్డి

పలమనేరు: విశ్రాంత ఉద్యోగులకు పెండింగ్ డీఏ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నాయకులు మనోహర్‌రెడ్డి కోరారు. స్థానిక సంఘ కార్యాలయంలో శుక్రవారం కార్యవర్గ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ కోవిడ్ మళ్లీ వ్యాపించే నేపథ్యంలో ఎస్ఎంఎస్ విధానాన్ని పాటించాలని సూచించారు.

ఘనంగా సీతా కల్యాణం

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు వేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం సీతారాముల కల్యాణం భేరివైశ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. అన్నదాన కార్యక్రమం జరిగింది.



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు


బీజేపీ నుంచి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

పలమనేరు: బీజేపీ నిరంకుశ పాలన నుంచి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ పిలుపునిచ్చారు. పల మనేరు సమీపంలోని ఓ ప్రయివేటు ఫంక్షన్ హాలులో శుక్రవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. నియోజకవర్గ ఇన్‌చార్జ్ పార్థసారథి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న కార్పొరేట్ పాలనపై తమ నాయకుడు రాహుల్‌గాంధీ విమర్శించినందుకు అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో బీజేపీ చేసిన డ్రామాను ప్రజలకు తెలియజేసేందుకే సేవ్ డెమోక్రసీ అనే కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా కేంద్రం మాట వినకుంటే ఈడీ, సీబీఐ, ఐటీలతో దాడులు చేస్తున్న ఘనత బీజేపీ దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు సురేష్, పీసీసీ అధికార ప్రతినిధి పార్థసారథి రెడ్డి, నియోజకవర్గ నాయకులు ఇనాయతుల్లా, వైఎం శ్రీనివాసులు, రవి రెడ్డి, భాస్కర్‌గౌడ, డైరీ శంకర్, డాన్, రమణారెడ్డి, శంకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత గౌతమ్

వ్యాయామంతో ఆరోగ్యం పదిలం



పుంగనూరు: మాట్లాడుతున్న న్యాయమూర్తి వాసుదేవరావు

పుంగనూరు: ప్రతి ఒక్కరు క్రమశిక్షణ కలిగిన జీవితాన్ని అలవర్చుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి వాసుదేవరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పీహెచ్‌సీలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి రోజూ వ్యాయమం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అలాగే నాణ్యమైన ఆహార పదార్థాలతో పాటు ఆకు కూరలు తీసుకోవాలని తెలిపారు. న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు గల్లా శివశంకర్‌నాయుడు, కార్యదర్శి కేవీ ఆనంద్‌కుమార్, న్యాయవాదులు వీరమోహన్‌రెడ్డి, హరినాథరెడ్డి, రవీంద్రనాథ్, సమివుల్లా, డాక్టర్ బాలసాయిరెడ్డి పాల్గొన్నారు.

పలమనేరు: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు శుక్రవారం మెగా వైద్యశిబిరం, మారథాన్ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారి యుగంధర్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. వైద్యాధికారి మల్లికార్జున రెడ్డి, కౌన్సిలర్ కుమార్, వాకర్స్ క్లబ్ సభ్యులు భాస్కర్, లెక్చరర్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

రొంపిచెర్ల: ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరికీ శారీరక శ్రమ అవసరమని మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రొంపిచెర్లలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సీహెచ్‌వో కాంతమ్మ, మండల ఆరోగ్య సూపర్‌వైజర్ పంకజ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

సోమల: ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని పీహెచ్‌సీ వైద్యాధికారి శివప్రతాప్ సూచించారు. మండల కేంద్రం సమీపంలోని హరిజనవాడలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించి, ర్యాలీ నిర్వహించారు. సీహెచ్ఓ అమరనాథ్, పర్యవేక్షకులు చిన్నప్ప, రహీమా, ఎఫ్ఎన్ఓ నాగవేణి పాల్గొన్నారు.

పుంగనూరు: పట్టణంలోని ప్రభుత్వాస్పత్రి మెడికల్ ఆఫీసర్ యశ్వంత్ ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం ర్యాలీ నిర్వహించారు.

బైరెడ్డిపల్లె: బైరెడ్డిపల్లె, తీర్థం పీహెచ్‌సీల ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.

చౌడేపల్లె: ఎస్సీ బాలుర వసతి గృహం విద్యార్థులతో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం, యోగా తరగతులు నిర్వహించారు. వైద్యాధికారి పవన్‌కుమార్ ఆహారపు అలవాట్లను వివరించారు.

'జగనన్నే మాభవిష్యత్'కు అనూహ్య స్పందన



సదుం: జాండ్రపేటలో పథకాలను వివరిస్తున్న పెద్దిరెడ్డి



గంగవరం కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

రామకుప్పం: మండలపరిధిలో శుక్రవారం జగనన్నే మాభవిష్యత్, నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి ఆధ్వర్యంలో బందార్లపల్లి పంచాయతీ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, సర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మీకు సంక్షేమ లబ్ధి అందిందా.. ఏవైనా సమస్యలు ఉన్నాయా అని ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. చంద్రబాబు పాలనకు, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు ఉన్న తేడాను వివరించారు. అనంతరం నాయకులు విలేకరులతో మాట్లాడుతూ అత్యధికశాతం ప్రజలు జగనన్న పాలన వైపు మొగ్గు చూపడంతోపాటు మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే సీఎం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

శాంతిపురం: 30 సొన్నేగానిపల్లెలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు ఇంటింటి పర్యటనలో పాల్గొన్నారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమ లబ్ధిని వివరించి, ఇతర అవసరాలను తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో, ఇప్పుడు జరిగిన మేలును బేరీజు వేసుకుని మంచిని ఆదరించాలని కోరారు. జెడ్పీటీసీ శ్రీనివాసులు, రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, రాష్ట్ర కార్పొరేషన్ల డైరెక్టర్లు చెంగప్ప, కృష్ణమూర్తి, రెస్కో మాజీ చైర్మన్ చక్రపాణిరెడ్డి, ఎంపీటీసీ బాబురెడ్డి, నాయకులు నిసార్, విజయకుమార్, చిన్నప్ప, సుధాకర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: సీఎం జగన్‌మోహన్ రెడ్డితోనే అందరికి సమన్యాయం చేకూరుతుందని ఎంపీపీ ఎన్.రెడ్డెప్ప, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాగారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో నాయకులతో కలసి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరించారు. కరపత్రాలను అందజేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు జాఫర్, సతీష్ రెడ్డి, రెడ్డిబాషా, శ్రీరాములరెడ్డి పాల్గొన్నారు.

గంగవరం: జగనన్నే మా భవిష్యత్– మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని మండలంలో వైఎస్సార్ సీపీ నేతలు ప్రారంభించారు. కరపత్రాలను ఆవిష్కరించారు. ఇంటింటా అభిప్రాయ సేకరణ చేపట్టారు. మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, సర్పంచుల సంఘం అధ్యక్షుడు గిరిరాజారెడ్డి, ఎంపీటీసీ శ్రీధర్, నాయకులు చంద్రప్ప, బాలకృష్ణ, సచివాలయ కన్వీనర్ల అధ్యక్షుడు పాల్గొన్నారు.

వి.కోట: మండలంలోని కుంబార్లపల్లెలో జగనన్నే మాభవిష్యత్, నువ్వే మా నమ్మకం జగన్ పోస్టర్లను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ఎంపీపీ యువరాజు ప్రారంభించారు. సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులతో కలిసి యజమానుల అనుమతితో డోర్ లోగో స్టిక్కర్లను అతికించారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుతం ప్రభుత్వానికి గల తేడాలను ప్రజలకు వివరించారు. వైస్ ఎంపీపీ తమీమ్‌ఖాన్, సర్పంచులు, సచివాలయ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రొంపిచెర్ల: రొంపిచెర్ల గ్రామ పంచాయతీలో జగనన్నే మాభవిష్యత్, నువ్వే మా నమ్మకం జగన్ కరపత్రాలను ప్రజా ప్రతినిధులు ఆవిష్కరించారు. ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ లబ్ధిని ఇంటింటికీ వెళ్లి వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, సర్పంచ్ ఇబ్రహీంఖాన్, నాయకులు భాస్కర్‌రెడ్డి, కరీముల్లా, శ్రీనాథనాయుడు, చిన్న నాగరాజ, లక్ష్మయ్య, సైపూల్లాఖాన్, గఫర్ తదితరులు పాల్గొన్నారు.

సదుం: సంక్షేమ పథకాలను అర్హతే ప్రమాణికంగా ప్రభుత్వం మంజూరు చేస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని జాండ్రపేటలో జగనన్నే మాభవిష్యత్, నువ్వే మా నమ్మకం జగన్ ప్రారంభోత్సవంలో వారు పాల్గొన్నారు. ప్రభుత్వ పాలనపై అభిప్రాయాలు సేకరించి, పోస్టర్లను అంటించారు. అలాగే బూరగమంద, చెరుకువారిపల్లె, సదుం, నడిగడ్డ, ఎర్రాతివారిపల్లె పంచాయతీల్లో కార్యక్రమం ప్రారంభం అయింది. సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ ప్రకాష్‌రెడ్డి, పార్టీ కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, సర్పంచ్ ఉషారాణి, కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

సోమల: మండలంలో పెద్ద ఉప్పరపల్లెలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గంగాధరం, కందూరులో ఎంపీపీ ఈశ్వరయ్య, నెల్లిమందలో జెడ్పీటీసీ అమాస కుసుమ, ఏఎంసీ చైర్మన్ అరుణమ్మ, నండింపల్లెలో వైస్ ఎంపీపీ ప్రభాకర 'జగనన్నే మా భవిష్యత్తు– మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. జేసీఎస్ మండల కన్వీనర్ రాశెట్టి మధు, సింగిల్ విండో మాజీ చైర్మన్ శ్రీనివాసులు సచివాలయ కన్వీనర్లు వరదం వెంకటరమణ, ఐలా సూరి, సురేంద్ర, తాతమల్లయ్య, మల్లికార్జున రెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యులు రమణయ్య, పీఎల్ఆర్ రాజారెడ్డి, టీచర్ రమణ, పురుషోత్తం, రాంబాబు, శరత్‌బాబు పాల్గొన్నారు.





పెద్దపంజాణి : పథకాలను వివరిస్తున్న ఎంపీపీ రెడ్డెప్ప, రామకుప్పంలో..



శాంతిపురం: స్టిక్కర్ అతికిస్తున్న నాయకులు



వి.కోటలో కరపత్రాల ఆవిష్కరణ



సోమలలో ఇంటింటి ప్రచారంలో నేతలు



రొంపిచెర్లలో కర్ర పత్రాల విడుదల